నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,3 మే 2024

నేడు సీఎం జగన్ నరసాపురం రాక

- సిద్ధం సభలో ఎన్నికల ప్రచారం

నర్సాపురం,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నర్సాపురంలో జరిగే సిద్ధంబహిరంగసభలో పాల్గొంటారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. గురువారంస్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10 గంటలకు టైలర్ హై స్కూల్ గ్రౌండ్ లో హెలికాప్టర్ దిగి రోడ్డు మార్గంలో స్టీమర్ రోడ్ లోని కనకదుర్గమ్మ ఆర్చి దగ్గర జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఇప్పటివరకు పార్లమెంటు స్థాయిలో జరిగిన సిద్ధం సభలలో ముఖ్యమంత్రి పాల్గొన్నారని, అసెంబ్లీ స్థాయిలో జరుగుతున్న రెండో విడత కార్యక్రమంలో భాగంగా నర్సాపురం వస్తున్నట్లు ప్రసాద్ రాజు తెలిపారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులుపాల్గొనిసభను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల 57 వేల 268 సీజ్

పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలో భాగంగా యాక్టివా మోటార్ సైకిల్ నందు ఇరువురు వ్యక్తులు 2 లక్షల 57 వేల 268 రూపాయలు తీసుకు వెళ్తుండగా పట్టుకున్నారు, సరియైన పత్రాలు చూపించక పోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఏవో గోవిందరాజులు తెలిపారు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రం సందర్శన

- అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలకులు

ఏలూరు,మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏలూరు జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి తో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు డా. కృష్ణకాంత్ పారక్, ఎస్.ఎ.రామన్ స్థానిక సర్. సిఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలు సంబంధించి జిల్లాలోని ఒక పార్లమెంట్, 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల బ్లాక్ లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కౌంటింగ్ ఏర్పాట్ల నిర్వహణను పరిశీలకులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వివరించారు.

ఈ పరిశీలనలో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాలు పరిశీలించారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు అనువైన సౌకర్యాలు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల ప్రక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేటట్లు జాగ్రత్తలు పాటించామని కలెక్టర్ వివరించారు. లెక్కింపు టేబుల్స్ , పోలింగ్ ఏజెంట్లు వచ్చే మార్గం , చుట్టు ప్రక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి కలెక్టర్ పరిశీలకులకు తెలిపారు. బస్సు రూట్లు, వాహన పార్కింగ్, పోలింగ్ సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగ్ రూమ్ లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్ ,కౌంటంగ్ హాలులో సిసి కెమేరాల ఏర్పాట్లు, మీడియా సెంటర్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగ్ హాలు, కౌంటింగ్ హాలులో ఆర్వోలువుండు స్థలం, రిజల్ట్ బోర్డు ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలకులకు చూపించి వివరించడం జరిగింది. అనంతరం పరిశీలకులు కౌంటింగ్ కేంద్రం నిర్వహణపై సంతృప్తిని వెలిబుచ్చారు. డిఆర్ఓ డి.పుష్పమణి, డిఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని నియోజకవర్గ ఆర్వోలు, ఎఆర్వోలు,ఎడి సర్వే పి.లక్ష్మణరావు, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

నేటి నుండి దివ్యాంగులు,
వయోవృద్ధులకు హోం ఓటింగ్ సౌకర్యం

భీమవరం, మేజర్ న్యూస్: మే 3 శుక్రవారం నుండి జిల్లాలోని వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుండే ఓటు వేసుకునే (హోం ఓటింగ్) సౌకర్యం కల్పించడం జరిగిందని, దీని కొరకు జిల్లా వ్యాప్తంగా 44 బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు పైబడి ఉన్న వయోవృద్ధులు, 40 శాతం పైబడి వికలత్వం ఉన్న దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం జిల్లాలో 44 హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

ఆచంట నియోజకవర్గంలో 4 బృందాలను, భీమవరం, ఉండి, నరసాపురం, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలలో 6 బృందాలు చొప్పున, పాలకొల్లు, తణుకు నియోజవర్గాలలో 8 బృందాలు చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో హోమ్ ఓటింగ్ బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్, పోలీస్ ఎస్కార్ట్ ఉంటాయన్నారు ఇదివరకే 12డి ఫారం అందజేసి హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

జిల్లాలో మొత్తం 7,050 మంది 85 సంవత్సరాల పైబడి ఓటర్లు ఉన్నారని, వీరిలో 562 మంది హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే 18,807 మంది దివ్యాంగులు ఉన్నారని, వీరిలో 591 మంది హోం ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా, 557 మంది ఓటింగ్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. 34 మంది సర్టిఫికెట్లను సమర్పించిన కారణంగా అర్హత సాధించలేదని తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ రెండు సార్లు జరుగుతుందని, తొలిసారి మే 3వ నుండి 5వ తేదీ వరకు, రెండవ సారి మే 6వ నుండి 8వ తేదీ వరకు జరుగుతుందన్నారు.85 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులు నియోజకవర్గాల వారీగా ఆచంట 86 మంది, పాలకొల్లు 329 మంది, నరసాపురం 112 మంది, భీమవరం 109 మంది, ఉండి 151 మంది, తణుకు 181 మంది, తాడేపల్లిగూడెం 151 మంది మొత్తం 1,119 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

సీతారాంపురం నార్త్‌లో విస్తృత ప్రచారం

నరసాపురం రూరల్,మేజర్న్యూస్ : మండలంలోని సీతారాంపురం నార్త్‌లో ఎన్డీఏకూటమి శాసనసభ పార్లమెంట్ అభ్యర్థులు విజయం సాధించాలని, శాసనసభ అభ్యర్థిబొమ్మిడి నాయకర్, పార్లమెంట్ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మలకు ఓట్లువేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు బొమ్మిడి నాయకర్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి ఫాలనలో ఈ రాష్ట్రం అప్పుల పాలు అయిందని, సామాన్యుడు మనుగడ కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు, మేజర్ న్యూస్ : కైకలూరు మండలం గుమ్మలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన 2 ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు కి,ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ కి వేయాలని కోరారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సైదు నాగేశ్వరరావు తో పాటు 100 మంది నాయకులు కార్యకర్తలు వైసీపీలో జాయిన్ అయ్యారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన ఈ ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదవారి జీవితాల్లో వెలుగును నింపాయని, అలాగే ఇంటి స్థలం ఆరోగ్యశ్రీ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొల్లేరు వాసుల జీవనోపాధి మెరుగుపడాలన్న ఉప్పుటేరుపై రెగ్యురేటర్ నిర్మించాలని మళ్లీ జగనన్న ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

కైకలూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధాన రెండు పార్టీలు ఎత్తుకు పై ఎత్తు వేస్తూ తలబడుతున్న పార్టీలు రసవత్తంగా రాజకీయం వ్యూహంలో ముందుకి వెళ్తున్నారు. రెండు పార్టీల అభ్యర్థులు ఒకరిపై ఒకరు మాటల తూటాలతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కి మద్దతుగా పవన్ కళ్యాణ్ కైకలూరు బహిరంగ సభకి వస్తున్న నేపథ్యంలో కూటమి నాయకులు సభా ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు.

జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ శుక్రవారం ఉదయం మసీదు సెంటర్ దగ్గరలో హెలికాప్టర్ లో దిగి అక్కడనుండి నేరుగా ప్రధాన తాలూకా సెంటర్లో రోడ్ షో నిర్వహిస్తారని నాయకులు తెలియజేశారు.కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల నుండి అధిక సంఖ్యలో అభిమానులు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వచ్చి సభలో పాల్గొని సభను జయప్రదం చేస్తారని, జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ తెలిపారు.

ముద్దరబోయిన అనుచరులు 100 మంది వైసీపీ పార్టీలో చేరిక

ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో గురువారం నూజివీడు టీడీపీ నాయకులు ముద్దరబోయిన వెంకటేశ్వరావు అనుచరులు చీమట తిరుపతి వెంకయ్య ఆధ్వర్యంలో షుమారు 100 మంది నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ వారినకి వైసీపీ కండువాలు కప్పి,సాధరంగా ఆహ్వానించారు. వైసీపీ కండువావైసీపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ రెపరెపలాడే శుభసూచికమని, లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా,వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని, ముగ్గురు కలిసి వచ్చినా,జగన్మోహన్ రెడ్డి సింగల్ గానే సింహం లా పోరాడుతాడని, రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి పక్షానే ఉన్నారని పేర్కొన్నారు. బడుగు,బలహీన వర్గాల పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని, ఏలూరు ఎంపీగా సీట్ ఇస్తానని మాయ మాటలు చెప్పి,ధనవంతులకు సీటు ఇచ్చారని గోరుముచ్చు గోపాల్ యాదవ్ ని వాడుకుని వదిలేసారని ఈ సందర్భంగా తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ నమ్మిన వారిని, బడుగు బలహీన వర్గాలను, అధికారం పీఠంపై కూర్చో పెడతారని మీరందరూ మళ్లీ జగన్మోహన్ రెడ్డికి ఓట్లేసి ముఖ్యమంత్రిని చెయ్యాలని ప్రజలను కోరారు.వైఎస్ఆర్సిపి పార్టీలోకి వచ్చిన మిత్రులందరికీ పార్టీ మీకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు,జిల్లా ఉపాధ్యక్షురాలు తులిమిల్లి పావనజ్యోతి సుజనా కుమారి, జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, జెడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, మాజీ ఎంపీటీసీ నక్కనబోయిన శ్రీమన్నారాయణ,ఎంపీటీసీ సాదం గోపీనాథ్, షేక్ నాగూల్ మీరా,గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమటా శ్రీనివాసరావు, నూజివీడు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ వాకా సక్కేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధలను అనుసరించి అభ్యర్థుల ఖర్చులు ఉండాలి

నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా

భీమవరం,మేజర్న్యూస్ : జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో నరసాపురం పార్లమెంటు నియోజవర్గనికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులుఖర్చుచేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రచారం లో చెసే ఖర్చులను షాడో బృందాలు, ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబందిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలని అన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకుని సమావేశాలు, ర్యాలీలు తీసుకుని నిర్వహించాలన్నారు. కరపత్రాల, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ముద్రించినట్లు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చును మాత్రమే చేయాలని, నిబంధనలను అతిక్రమించి ఎక్కువ ఖర్చును చేసినట్లయితే అనర్హత వేటు పడుతుందని పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి గమనించాలని నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల సహాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బీజేపీని ఓడించండి

ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: విభజన హామీలు అమలు చేయకుండా ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బీజేపీ ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా ఓడించాలని విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధనా సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. గురువారం మధ్యాహ్నం ఆంధ్రుల హక్కులు ఆత్మగౌరవ పోరాట యాత్రలో భాగంగా రాజమండ్రి నుండి ఏలూరు వెళ్తూ తాడేపల్లిగూడెంలో చలసాని శ్రీనివాస్ పాత్రికేయులతో మాట్లాడారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణా గోదావరి బేసిన్ నుండి తరలిస్తున్న క్రూడాయిల్ కు ఉత్తరోత్తరా ఏటా ముప్పై నలభై వేల కోట్ల రూపాయల రాయల్టీ ఆంధ్ర ప్రదేశ్ కు వస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చని అయితే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు మూడూ దీని గురించి ప్రశ్నించకుండా, గ్యాస్ విషయంలో నిలదీయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఊడిగం చేయడం దారుణమని , అది రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని అన్నారు. మోదీ పాలనలో ప్రవేశపెట్టిన తొమ్మిది బడ్జెట్లలో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని, విభజన హామీల్లో భాగంగా ఇవ్వాల్సిన నిధుల విషయంలో నయవంచనకు పాల్పడిందని చలసాని శ్రీనివాస్ ధ్వజం ఎత్తారు. సంక్షేమం పేరుతో ప్రజలకు తాయిలాలు పంచుతున్నారని , యువతను సొంత కాళ్లమీద నిలబెట్టే ప్రయత్నం చేయడం లేదని చలసాని శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు రాజకీయ నేతలుచేపలు దానం చేస్తున్నారని, చేపలు పట్టుకునే నైపుణ్యం నేర్పడం మీద దృష్టి పెట్టడం లేదని అన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం నికరంగా నిలబడి, బిజెపికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్న సీపీఐ , సీపీఐఎం, అభ్యర్థులను, జేడీ గారి లాంటి వారిని గెలిపించాలని చలసాని శ్రీనివాస్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో ప్రత్యేక హోదా అంశాన్నిపెట్టినప్పటికీ మిగిలిన పార్టీలు దానిపై మాట్లాడకపో వడం సిగ్గుచేటని అన్నారు. ఆయనతో ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు అప్పలనాయుడు, విద్యార్థి జే.ఎ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుల్లి రాజు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి... కానూరి

నరసాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కానూరు ఉదయ భాస్కర కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మేదర్ల వంతెన దగ్గర వ్యాన్ల స్టాండులో డ్రైవర్లతో మాట్లాడారు. వారి ఇబ్బందుల్ని అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రజల ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు పెరిగాయన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ,ప్రత్యేకహో దారావాలంటేకాంగ్రెస్ రావాలన్నా రు. యువత ఉద్యోగాలు లేకుండా ఇక్కట్లు పడుతున్నారని, ఆక్వా రైతులు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఆక్వా రైతుల్ని ఆదుకుంటుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, వశిష్ట గోదావరిపై బ్రిడ్జి కలను సాకారం చేస్తుందన్నారు. హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో న్యాయవాది పోలిశెట్టి బాబ్జి,గుబ్బల కృష్ణారావు, చేగొండి బాలాజీ, అమర్, మాణిక్యాలరావు, మృత్యుంజయ, కొప్పర్తి కృష్ణమూర్తి, పోతురాజు రాజు, మూస్కూడిసాల్మన్,సోడదాసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

"రాష్ట్రం కోసం ప్రజలంతా ఏకం కావాలి" :

చింతమనేని ప్రభాకర్ పిలుపు

దెందులూరు,మేజర్న్యూస్ : పెదపాడు మండలం కొక్కిరపాడు పంచాయితీ వేంపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు, వైసిపి సర్పంచ్ అభ్యర్థి(రెబల్) మరీదు రామయ్య సహా పలువురు నాయకులు వైసిపి కి వీడ్కోలు –ప్రజా నాయకుడు చింతమనేని ప్రభాకర్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ తెదేపాలో చేరికగురువారం సాయంత్రం దుగ్గిరాల్లో జరిగిన కార్యక్రమంలో మరీదు రామయ్య, మరీదు వెంకటేశ్వర రావు (బాబు), పులిచెర్ల నాగు (గౌడ సంఘం మాజీ అధ్యక్షులు), మరీదు నాగరాజు, మరీదు కొండయ్య, ఆరేపల్లి ధర్మారావు, కంబాల ముసలయ్య,బోలెం శ్రీనివాసరావు సహా దెందులూరు మండలం చల్ల చింతలపూడికి చెందిన పలువురు నాయకులు వైసిపిని వీడి టిడిపిలో చేరగా చింతమనేని ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, "అన్ని వర్గాల సంక్షేమానికి లబ్ది చేకూర్చేలా ఉమ్మడి మ్యానిఫెస్టో ఉందని, జగన్ పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచేశారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి తద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయటం కేవలం చంద్రబాబు కే సాధ్యం అవుతుందని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మే13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ప్రజలంతా టిడిపి బిజెపి జనసేనకు కూటమికి మద్దతు ఇవ్వాలని దెందులూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు చంటిబాబు, టిడిపి నాయకులు సంపంగి తిలక్, బాలిబోయిన నవహర్షా, వాసా అన్నవరం, వీరాంరెడ్డి రమేష్ సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు..

క్రాఫ్ట్ ఇండియా
క్రాఫ్ట్‌బజార్
చేనేత వస్త్రహస్తకళా ప్రదర్శన మరియు అమ్మకం
సమయం : ఉదయం 11గం॥ నుండి రాత్రి 9.30 వరకు
25-04-2024 నుండి ప్రారంభం
ఈ ప్రదర్శన కొద్ది రోజులు మాత్రమే
ప్రవేశం ఉచితం
వేదిక : టి.టి.డి కళ్యాణ మండపం
కొత్త బస్టాండ్ దగ్గర, ఏలూరు

ఎన్నికలు సజావుగా జరిగేలా సిబ్బంది కృషి చేయాలి

ఆర్డీవో అచ్యుత అంబరీష్

నర్సాపురం, మేజర్ న్యూస్ : ఎన్నికలు సజావుగా జరిగేలా పోలింగ్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో ఎం అచ్యుత అంబారీష్ అన్నారు. స్థానిక వై ఎన్ ఎం కాలేజీలో గురువారం పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో, నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది సమిష్టిగా పనిచేసి ఎన్నికలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కం రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రిని తీసుకునే సమయంలో ఒకటికి రెండుసార్లు చెక్ చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రిని స్వీకరించిన తర్వాత ప్రిసీడింగ్, సహాయ ప్రెసిడెంట్ అధికారులు అక్కడనుండి రూట్ బస్సుల్లో నేరుగా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని అన్నారు.

జగన్‌ను మళ్ళీ సీఎం గా చేయాలి

- వైసీపీ అభ్యర్థి గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు,మేజర్‌న్యూస్:పట్టణం 28 వ వార్డ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన గడప గడపకు కార్యక్రమం లో పాలకొల్లు నియోజక వర్గ కన్వీనర్ ఎమ్మెల్యే అభ్యర్థిగుడాలశ్రీహరిగోపాలరావుఇంటింటికితిరిగిఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైసీపీ ప్రభుత్వం తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మేక శేషుబాబు,గుణం నాగబాబు, ఎడ్ల తాతాజీ జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు టౌన్ ప్రెసిడెంట్ సంతక సత్తిబాబుగారు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి మహిళా కార్యదర్శి మద్ద చంద్రకళ, పాల్గొన్నారు,

ప్రజల గుండెల్లో పెద్ద కొడుకుగా జగన్

అవ్వ,తాత, వికలాంగ పెన్షన్‌దారులకు ఇబ్బంది కలిగిస్తున్న చంద్రబాబు

వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు

కలిదిండి, మేజర్‌న్యూస్ :ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, వైస్సార్ ఆరోగ్య కేంద్రములను నెలకొల్పి ప్రజలు మండల కేంద్రమునకు వెళ్లి ప్రయాసలు పడకుండా తమ గ్రామం లోనే పరిష్కరించే విధంగా భవనాలు నిర్మించి, అద్భుతమైన సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో ఒక పెద్ద కొడుకు గా సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారని ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు అన్నారు ప్రజలంతా ఏ గడప గడపకు వెళ్లిన జగన్ తో కలసి నడవడానికి మేమంతా సిద్ధమని తెలిపి మాతో కలసి నడుస్తున్నానరని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు దుర్మార్గమైన ఆలోచనతో నేడు అవ్వా తాత, వికలాంగ పెన్షన్ దారులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. 5 సంవత్సరములో కనీసం 5 నెలలు కూడా కనబడని ఈ ప్రతిపక్ష నాయకుడు అసత్య ప్రచారాలతో గతంలో అందరిని మోసం చేసినమాదిరిగానేమరలఅందరినిమోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ మధ్య అసభ్యకర వీడియోలతో పాటు అసత్య ప్రకటనలతో మరింత దిగజారి ప్రవర్తిస్తున్నాడని, ఇటువంటి మోసకారి అబద్దాల కామినేని అన్నారు. ఈనెల 13తో తగినబుద్ధి చెప్పాలని దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలిదిండి మండలం భాస్కరరావుపేట, సంతోషపురం దళితవాడ లలో ని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 45వ. రోజుగా ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలియజేస్తూ ముందుకు సాగారు వీధి వీధినా ఎమ్మెల్యే డిఎన్ఆర్ కి , స్వాగతం పలుకుతూ ర్యాలీగా కదిలారు. ఆయన మాట్లాడుతూ చెప్పిన పథకం చెప్పినట్లుగా చెప్పిన సమయమునకు అందించిన ఏకైక నాయకుడు ముఖ్య మంత్రి జగన్ మాట ఇస్తే మాటకు కట్టుబడే ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం, ప్రతి సంక్షేమ ఫలాలను అర్హత ఒక్కటే ప్రామాణికంగా ఎటువంటి అవినీతి, దళారీ వ్యవస్థ లేకుండా అందించిన సంక్షేమాలను గ్రామ సచివాలయాల ముందర ప్రదర్శించి పారదర్శక పాలన అందిస్తున్న జగన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని డిఎన్ఆర్ కోరారు. శాసన సభ అభ్యర్థి గా నన్ను, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ని దీవించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, ఏఎం చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు పోసిన చెంచురామయ్య, సర్పంచ్ గద్దె ఆనంద్ కుమార్, ఎస్ఐ రాజు, ఎంపీటీసీ చవ్వాకుల పద్మ, సంతోషపురం సర్పంచ్ ద్రోణాద్రి నాగలక్ష్మి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు దనికొండ మేరమ్మ, సంతోషపురం మాజీ సర్పంచ్ కాలువ నల్లయ్య, మాజీ ఏఏంసి చైర్మన్లు అయినాల బ్రహ్మాజీ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విలువైన రాజకీయాలు చేస్తా

జై భారత్ అభ్యర్థి తులసీరామ్

: పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లు అసెంబ్లీ జై భారత్ పార్టీ తరఫున అభ్యర్థిగా బెజవాడ తులసిరావు పోటీ చేయుచున్నారు, ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ పార్టీ ఆశయాలు మేనిఫెస్టో నచ్చి పోటీ చేయుచున్నానని, ఎలమంచిలి మండలం లక్ష్మీ పాలానికి చెందిన ఒక సామాన్య రైతు కుటుంబం లో జన్మించి, ఐటి ప్రొఫెషన్‌లో ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉభయగోదావరి జిల్లాలో, ఎలమంచిలి మండలం ప్రతి స్కూలుకి వేల కంప్యూటర్లను తన కుటుంబ సభ్యులతో కలిసి అందజేశానని, పేదవారికి కంటి ఆపరేషన్లు చేయించి పలువురికి చేదోడుగా నిలిచానని , అనేక గ్రామాల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ లు నిర్మించి అండగా ఉన్నానని అన్నారు, కులమతాలకు అతీతంగా నేటి రాజకీయాలకు భిన్నంగా యువతను ఐటీ రంగంలో తీర్చిదిద్దుతానని అందుకే రాజకీయాల్లో అడుగుపెట్టానని ఆయన అన్నారు, సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల గుర్తు టార్చిలైట్ పై వేసి తన విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు,

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు

మైక్రో అబ్జర్వర్లు నియామకానికి ర్యాండమైజేషన్

ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లుకుమైక్రోఅబ్జర్వర్లునియామకానికిసంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ ,ఎస్.ఏ.రామన్‌ల సమక్షంలో జిల్లా రెవిన్యూ అధికారిడి.పుష్పమణికలెక్టరేట్‌లోనిఎన్.ఐ.సి.,లో నిర్వహించారు. జిల్లాలో 415 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించారు. ఆయా ప్రాంతాలలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 495 మంది మైక్రో అబ్జర్వర్లును నియమించడం జరిగింది. వీరికి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి, ఎన్.ఐ.సి. అధికారి శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి 5వ తేదీ వరకు

హోమ్ ఓటింగ్‌కు ఏర్పాట్లు

926 మందికి హోమ్ వోటింగ్:

4,5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ : జిల్లా కలెక్టర్

ఏలూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకుహోమ్‌ఓటింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలో ప్రతీ ఒక్కరూ తమఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ఓటింగ్ శాతం పెంచవచ్చని, ఈ కార్యక్రమంలో భాగంగా కదలలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు " హోమ్ ఓటింగ్" విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టామన్నారు. హోమ్ ఓటింగ్ కు జిల్లాలో 926 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి ఈ నెల 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలసిబ్బంది " హోమ్ ఓటింగ్" కు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి హోమ్ ఓటింగ్ కు చర్యలుతీసుకుంటారన్నారు. హోమ్‌వోటింగ్‌విధానంలో సెక్టోరల్ ఆఫీస్, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ బూత్ అధికారి,ఆర్మ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్‌ఉంటారని,వోటింగ్‌ప్లాటుఫారం ఏర్పాటుచేసి, వోటింగ్ విధానం పూర్తి సీక్రెట్ ఓటింగ్‌గా జరిగేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర సేవల విభాగం సిబ్బందికి ఈనెల 4, 5 తేదీలలో ఆయా నియోజకవర్గాల ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చన్నారు. 63-ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంగుటూరు మండలం నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లోను, 64- దెందులూరు నియోజకవర్గంలో పెదపాడు మండలం వట్లూరులోని సర్ సి.ఆర్.రెడ్డిమహిళా కళాశాలలో, 65- ఏలూరు నియోజకవర్గంలో ఏలూరు కొత్తదిబ్బ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 67- పోలవరం నియోజకవర్గంలో కోటరామచంద్రాపురంలో ఐ.టి.డి. ఏ .కార్యాలయంలో,68-చింతలపూడినియోజకవర్గంలో చింతలపూడి లోని గురుభట్లగూడెం రోడ్డులోని జిల్లాపరిషత్ బాలికల హై స్కూల్‌లోను, నూజివీడు నియోజకవర్గంలో నూజివీడు లోని ట్రిబుల్ ఐటిలోని ఏబి-1 బ్లాక్ లోను, 73- కైకలూరు నియోజకవర్గంలో కైకలూరులో పాత తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది, మరియు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర సేవల విభాగం సిబ్బంది ఆయా నియోజకవర్గాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చనికలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు.

మంచినీరు, పెన్షన్ల సమస్యలు పరిష్కారానికి కృషి

ఎన్డీఏ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి వెల్లంపల్లి స్టేజ్ వెంకట్రామన్నగూడెం ఎన్నికల శంఖారామం లో భాగంగా పర్యటించిన జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపి రాజు టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ పాల్గొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక 25 హౌస్ లోన్స్ ఆపేశారు 20 మంది పెన్షన్స్ ఆపేశారు టైంకి మంచినీళ్లు ఎక్కట్లేదు ఈ సమస్యలన్నీ ఇప్పుడున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కు ఏమీ అర్థం కావట్లేదు 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడున్న సర్పంచ్ గాని ఎంపిటిసిలు గాని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలాంటి అభివృద్ధి చేశారనేది ఒకసారి అర్థం చేసుకోవాలని బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి, జనసేన బిజెపి అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే లంక భూముల సమస్యలు తీరాయి

పెనుగొండ,మేజర్ న్యూస్:లంకభూముల్లో శాశ్వత భూహక్కు పట్టాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీకే చెందుతుందని, సీఎం జగన్‌తో లంక వాసుల భూముల కష్టాలు తీరాయని మాజీమంత్రి, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట మండలంలోని లంక గ్రామాలైన అయోధ్యలంక, మర్రి మూల, రావిలంక, నక్కిళలంక, పుచ్చలలంక, కోడేరు పల్లిపాలెంల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఏటా వరద ముంపుకు గురవుతూ తీవ్ర నష్టానికి గురవుతున్నారరన్నారు. సరైన పట్టాలు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తరుణంలో సీఎం జగన్ ముందడుగు వేసి సమస్యను పరిష్కరించారన్నారు. ఎంతమంది జత కట్టినా కూటమి నాయకుల్లో ఓటమి భయంతో వెన్నులో వణుకుపుడుతుందన్నారు రోజురోజుకు వైఎస్సార్ సీపీపై నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ పెరుగుతున్న ఆదరణతో ఓటమి భయం పట్టుకుందన్నారు. దీంతో దుష్ప్రచారాలకు తెరలేపారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన కూటమి నాయకులు ఇతరులపై బురద వేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు ఎవరూ వీటిని నమ్మే స్థితిలో లేరన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా అధికారంలోకి రాలేరని, ఇంటికే పరిమితం కావడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి కృష్ణవేణి, ఎంపీటీసీ కంచుస్థంభం ఆదిలక్ష్మీ శ్రీను, కొల్లు ప్రభాకర్, ఏఎంసీ డైరక్టరు మానుకొండ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి బాలకృష్ణ, కొప్పాడి సత్యనారాయణ, అడ్డాల గంగరాజు, నేతల సంజీవరావు, రొక్కాల వెంకటేశ్వరరావు, వడ్లమూడి శ్రీను, బద్దే కృష్ణంరాజు, నక్కా ఆనందరావు, గుడాల రామచంద్రరావు, మానుకొండ సూరిబాబు, కొల్లు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు చందాలు, రాష్ట్ర ప్రజల నుండి సెస్సు అవసరం లేదు

పవన్ కళ్యాణ్‌కు సీపీఎం సూచన

కుక్కునూరు.మేజర్‌న్యూస్: తమ సర్వస్వాన్ని పోలవరం ప్రాజెక్టుకోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు చెల్లించవలసిన పరిహారాన్ని బిచ్చమెత్తి (క్రౌడ్ ఫండింగ్) సేకరిస్తామని పవన్ కళ్యాణ్ చెప్పడం సిగ్గుచేటు అని సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు అన్నారు. గురువారం నాడు జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సీపీఎం కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ...విభజన చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక దాని నిర్మాణ బాధ్యత సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ నిర్వాసితుల పునరావాసం, పరిహారం నిమిత్తం రాష్ట్ర ప్రజలపై సెస్సు విధిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిపాదించడం గర్హనీయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి చట్ట ప్రకారం ఈ రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకోవాల్సింది పోయి వారికి సాష్టాంగపడడం దారుణమని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి ఎంపీ అభ్యర్థి మహేష్ కుమార్ యాదవ్ వీరిద్దరూ కలిపి రెండు కోట్ల రూపాయలు పోలవరం నిర్వాసితులకు ప్రకటన చేసినారు, కానీ నిర్వాసితులకు కావలసింది మీరిచ్చే ఆర్థిక సహాయం కాదని, కేంద్ర ప్రభుత్వం దగ్గర నుండి పోలవరానికి రావలసిన నిధులు కేంద్ర ప్రభుత్వం మెడల ఉంచి పోలవరం నిర్వాసితులకు ఇప్పించండి అని అన్నారు. అంతేగాని మీరు ఇచ్చే దానధర్మాలకు నిర్వాసితులు తీసుకోవటానికి సిద్ధంగా లేరని పవన్ కళ్యాణ్ మొన్న ప్రజల నుండి పన్ను రూపంలో వసూలు చేసి నిర్వాసితులకు ఇస్తామని అన్నారు. పోలవరం నిర్వాసితులు ఆ పద్ధతిలో కోరుకోవటం లేదు అన్నారు. రాష్ట్ర ప్రజలనుండి సెస్సు వసూలు చేస్తాం, బిచ్చమెత్తి పరిహారం చెల్లిస్తాం అన్న జనసేన అధినేత ప్రతిపాదనను ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు.

రాష్ట్రంలోనూ,జిల్లాలోనూ వైసిపి అభ్యర్థులను గెలిపించాలి

క్రైస్తవులకు పాస్టర్ వైయస్ విమలమ్మ విజ్ఞప్తి

ఏలూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ లీడర్స్ మీట్ గురువారం స్థానిక గ్రాండ్ ఆర్య హోటల్లో జరిగిందని రెవరెండ్ పి. జీవన్ కుమార్ తెలిపారు,ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరి, పాస్టర్ వైయస్ విమలారెడ్డి శాంతి సందేశం ఇచ్చారని, క్రైస్తవుల ఐక్యత గురించి బోధించారని తెలిపారు. జిల్లాలో, రాష్ట్రంలో అన్ని సీట్లు వైఎస్ఆర్సిపి గెలవాలని ప్రార్థన చేశారు. నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె ప్రసాదరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని మరొకసారి సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, పాస్టర్లకు గౌరవ వేతనం ఐదు వేల రూపాయలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. మళ్లీ ఆయనను సీఎంని చేయాలని క్రైస్తవులకు విజ్ఞప్తి చేశారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ క్రైస్తవులు వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉండాలని కోరారు. అబ్రహం మాస్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. క్రైస్తవులు చైతన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్రైస్తవుల సదస్సుకు ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ తరఫున పాస్టర్స్, స్వచ్ఛంద సంస్థల నాయకులు, న్యాయవాదులు, తరలివచ్చారని జీవన్ కుమార్ తెలిపారు. 13 వ తారీఖున వైఎస్సార్సీపీకిఒకటి ఎమ్మెల్యే, రెండోది ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ విమలమ్మ ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పీవీ రాజు, కలతోటి డోమినిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డి విఆర్‌కె చౌదరి, పాస్టర్ సుధాకర్, డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జాన్ గురునాథం, చిక్కాల జాన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా లయన్స్ క్లబ్స్ సేవలు

జోన్ ఛైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళి కృష్ణంరాజు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషం ఏదొఒక సేవా కార్యక్రమం జరిపే ఏకైక సంస్థ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ సభ్యులు గా సంతృప్తి కరమైన సేవలు పేదలకు, బడుగు బలహీన వర్గాలకు, విద్యార్థులకు, నిరాశ్రాయలకు, వృద్ధులకు అనేక సేవలు అందుతున్నాయిని యువత లయనిజంలో కి రావాలని 316జి జిల్లా లయన్స్ క్లబ్ జోన్ ఛైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు 316జి గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాల రావు సరోజినీ పెళ్లి రోజు సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసారు. లయన్ సత్య స్వరూప్ సహకారం తో బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ%శీ%లో క్లబ్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య మాట్లాడుతూ జిల్లాగవర్నర్‌గా అనేక సేవలు అందిస్తున్న గట్టిం మాణిక్యాలరావు దంపతులకు పెళ్లిరోజు 10 మంది మహిళలకు సహకార అందించాలని సేవా కార్యక్రమం జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుకూరి మెహర్ ప్రసాద్ లయన్ జామి సత్యనారాయణ,లయన్ కోప్పెళ్ల సాయి సత్యనారాయణ రాజు పల్లెలశేషగిరి తదితరులు పాల్గొన్నారు.

సరిపల్లిలో వేసవికాల శిక్షణ తరగతులు

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :మండలంలోని సరిపల్లి గ్రామంలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభినట్లు నిర్వహకుడు మైలాబత్తుల ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో విద్యార్థిని విద్యార్థులకు 45 రోజుల శిక్షణ కాలంలో కంప్యూటర్ తరగతులు , డాన్స్ కొరియోగ్రఫీ, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు కరాటే శిక్షణ తరగతులు బుధవారం సరిపల్లి అంబేద్కర్ భవనం లో స్థానిక సర్పంచ్ ఈద సురేష్ బాబు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు సాంకేతిక విద్యపై కూడా అవగహన కల్పిస్తే భవిష్యత్ లో అన్ని రంగాలలో నైపుణ్యత సంపాదించుకోవడానికి గొప్ప సువర్ణావకాశం అని అన్నారు. ఈ శిక్షణ కేవలం 45 రాజులు మాత్రమే వుంటుంది అని అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సెర్టిఫికెట్ లు బహుకరణ చేయడం జరుగుతుంది అని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఖితపూడి గ్రామ సర్పంచ్ పోతురాజు చిట్టిబాబు, సరిపల్లి గ్రామ ఉప సర్పంచ్ గమిడ రత్నరాజు, రెవ జీజే మోజెస్, ఫన్నీ,సోడదాసి శ్రీధర్, గ్రామ వైసిపి నాయకులు వర్ధనపు యేసు రత్నం,గమిడి మధుబాబు,మైలా బత్తుల కృష్ణంరాజు,పిట్ట డేవిడ్సన్,టిడిపి నాయకులు దాయం బంగారు రాజు, గమిడి రాము, చిన్నం సునీల్, మైలబత్తుల నరేష్,బల్ల అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో కూటమి

అభ్యర్థి రోషన్ కుమార్ సతీమణి ప్రచారం

జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలపూడి ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ సతీమణి విజయ గురువారం పాల్గొన్నా రు.జంగారె డ్డిగూడెం పట్టణంలో ఉన్న 29 వార్డుల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన సొంగ రోషన్ కుమార్, పుట్టా మహేష్ యాదవ్ నీ అఖండ విజయంతో గెలిపించాలంటూప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం లో సూపర్ సిక్స్ శంఖారావం పూర్తి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వార్డుల వారిగా టిడిపి జనసేన బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ సతీమణి విజయ పలు వార్డుల్లో మహిళలతో కలిసి ఎన్నికల ప్రసారాన్ని నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

పెన్షనర్లను ఇబ్బంది పెట్టిన

నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదు

ఏలూరు,మేజర్ న్యూస్ : నెల నెల నెలా చిరు నవ్వులతో ఇంటి వద్దే పెన్షన్ తీసుకొనే దివ్యాంగులు, అవ్వాతాతలు ఇప్పుడు మండుటెండలో ప్రాణాలకు తెగించి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని స్వామి వివేకానంద ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కోలా భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మంచినీటి సౌకర్యం లేక బ్యాంకుల వద్ద క్యూ లైన్లలలో పడిగాపులు పడి, అపస్మారక స్థితికి చేరుకొంటూ అనేక కష్టాలకు గురఔతున్నారని వాపోయారు. అధికార దాహం, స్వార్థ రాజకీయ ప్రయోజనం కొరకు చంద్రబాబు కూటమి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడటం వలన పెన్షన్ దారులను తీవ్ర కష్టాలకు, ప్రాణాపాయాలకి గురవుతున్నారని అన్నారు. దీనికి కారకులైన కూటమి పెద్దలు తగిన భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని భాస్కర్ రావు హెచ్చరించారు.